పాఠ్య ప్రణాళిక

- ఉపాధ్యాయుని పేరు : **కె. సురేష్**
- విషయము : సాంఘిక శాస్త్రము
- తరగతి : 6 వ తరగతి
- పాఠ్యాంశము : 6.8.1 వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం
- పాఠశాల పేరు : జి. ప. ఉ. పాఠశాల (బాలురు), శ్రీకాళహస్తి
- తేది : ఆగష్టు
- కాలం : 40 నిమిషాలు
- పీరియడ్లు : 4

క్ర. సం.	సోపానాలు	బోధనాభ్యసన ప్రక్రియ	మూల్యాంకన సాధనాలు	మూల్యాంకన ఆధారాలు
1	మధ్యోపధ్యాయం	**మొత్తం తరగతి కృత్యం:-** "వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం" అనే పాఠ్యాంశం ఆధారంగా ఆలోచింప చేసే ప్రశ్నలు అడుగుతాను (కొన్ని చిత్ర పటాలను చూపిస్తూ) 1. రైతులు పండించిన పంటలను తమ అవసరాలకు పోగా మిగిలిన వాటిని ఏంచేస్తారు? 2. రైతులు తమ ఉత్పత్తులను ఎక్కడ అమ్ముతారు? 3. సంతలు, రైతుబజారులు, మార్కెట్లు రైతులకు లాభదాయకంగా ఉన్నాయా? పై ప్రశ్నలకు పిల్లలు చెప్పే సమాధానాలను నల్లబల్లపై వ్రాసి చెప్పబోయే పాఠ్యాంశాన్ని "వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం" అని నల్లబల్లపై రాస్తాను. ఈ రోజు మనం "వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం" గురించి తెలుసుకుందాము.	పరిశీలన  	టీచర్ ప్లానర్
	ముఖ్యాంశాలు: భావనలు	**ప్రస్తుత పీరియడ్ పథకములోని ముఖ్యాంశాలు: భావనలు:** వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం - వీధులలో కూరగాయలు అమ్మకం – సంత - చౌటుప్పల్ లో ఆదివారం సంత: - ఇంద్ర – ఎండు మిర్చి వ్యాపారం - ఆంధ్ర ప్రదేశ్ లో రైతు బజారు: - వర్తకము వీధులలో తిరిగి అమ్మేవారు – మార్కెట్ – రైతు బజార్ - పావలా వడ్డీ - స్వయం సహాయక బృందాలు - టోకు వర్తకులు. సురేష్ శ్రీకాళహస్తి - 9441775926	అట్లాసు గ్లోబు మ్యాపులు చార్టులు ప్రాజెక్టులు ఇతర సంబంధ సాధనాలు	పాఠ్యపుస్తకములు ప్రామాణిక గ్రంథాలు వార్తా పత్రికలు స్క్రాప్ బుక్స్ జీవిత చరిత్రలు ఇతర గ్రంథాలు

క్ర. సం.	సోపానాలు	బోధనాభ్యసన ప్రక్రియ	మూల్యాంకన సాధనాలు	మూల్యాంకన ఆధారాలు
2	విషయ అవగాహన కోసం కృత్యాలు	తరగతిలోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా జట్లు చేస్తాను. ఒక జట్టులో 4లేదా 5 మంది ఉండేలా చూస్తాను. ఒక్కొక్క జట్టుకూ ఒక్కొక్క చర్చనీయాంశము కేటాయిస్తాను. [చ ర్చ ని యాం శా లు] ✓ సంత ✓ ఎండు మిర్చి వ్యాపారం ✓ ఆంధ్ర ప్రదేశ్ లో రైతు బజారు ✓ పావలా వడ్డీ ✓ స్వయం సహాయక బృందాలు ✓ టోకు వర్తకులు భావనలను నల్లబల్లపై రాయాలి. తరువాత ఎంపిక చేసిన ఈ విషయాలను (భావనలను) జట్లలో చర్చింప చేసి వారియొక్క వ్యక్తిగత నోట్ పుస్తకాలలో, ఈ ముఖ్యాంశాలకు చెందిన ప్రశ్నలను, వాటికి సమాధానాలను రాసుకొని జట్లవారీగా ప్రదర్శించాలి. జట్లవారీగా చెప్పిన సమాధానాలను నల్లబల్లపై రాసి, కీలక ప్రశ్నలకు విద్యార్థులు చెప్పిన సమాధానాలను పోల్చాలి. వివరించాలి.	పరిశీలన 	టీచర్ ప్లానర్ 
3	సాధ్యాంశాన్ని చదవడం - ప్రశ్నించడం ప్రతిస్పందించడం	○ విద్యార్థులు అందరూ వ్యక్తిగతంగా క్షుణ్ణంగా చదవమని చెప్పి అర్థంకాని పదాలను నోట్ పుస్తకంలో రాసుకోమనాలి. తరువాత వారు వ్రాసుకున్న కష్టమైన అర్థంకాని పదాలను విద్యార్థులచే చెప్పించే ప్రయత్నం చేయాలి, పిల్లలు చెప్పిన సమాధానం సరికాకపోతే వివరించాలి. ❑ మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం ఏ బృందాలను ఏర్పరచింది? ❑ స్వయంసహాయక బృందాల తమ సభ్యులకు ఎంత వడ్డీకి రుణాలు ఇస్తాయి? ❑ రైతులకు, వినియోగదారులకు లాభం కలిగేలా ప్రభుత్వం ఏ బజారులను ఏర్పరచింది? ❑ సంతలు చిన్న రైతుల జీవితాలను బాగుపరుస్తాయా? ❑ గౌరిలాంటి సంచార వర్తకులకు ప్రభుత్వం ఏ మార్గాల ద్వారా సహాయపడవచ్చు? ❑ బ్యాంకులు చిన్న వ్యాపారులకు ఎందుకు రుణాలు ఇవ్వవు? సురేష్ శ్రీకాళహస్తి - 9441775926	జట్టుపని  	పిల్లల డైరీ

క్ర. సం.	సోపానాలు	బోధనాభ్యసన ప్రక్రియ	మూల్యాంకన సాధనాలు	మూల్యాంకన ఆధారాలు
4	సమకాలీన అంశాలపై ప్రతిస్పందన-ప్రశ్నించడం	ప్రస్తుతం మన పాఠ్యాంశానికి సంబంధించిన సమకాలీన అంశాలపై అనుబంధ ప్రశ్నలు పిల్లలచేత అడగ నివ్వాలి. లేదా ఈ సామర్థ్యాన్ని విద్యార్థులలో సాధించడానికి కొన్ని ప్రశ్నలు అడుగుతాను. వివరిస్తాను. చర్చిస్తాను. అవి సమకాలీన అంశాలను ప్రతిబింబించాలి. ❑ రైతు బజారులు లేకపోతే కూరగాయల ధరలు ఎలా ఉంటాయి? ❑ డ్వాక్రా గ్రూపులు లేనట్లయితే మహిళలకు, చిన్న వ్యాపారులకు నష్టమేమిటి? ❑ రైతు బజారులలో నిజంగా రైతులే లాభం పొందుతున్నారా? ❑ చిన్న వ్యాపారులకు ఏవిధంగా ప్రభుత్వం రుణాలు ఇవ్వవచ్చు? ❑ రైతుబజారులలో తూనికలు, కొలతలు సక్రమంగా ఉంటున్నాయా? ❑ రైతుబజారు ఉన్నప్పటికీ మనకు వారపు సంత అవసరమా? ❑ రైతు బజారులు, వారపు సంతలు రైతులకు గిట్టుబాటు ధరలు అందిస్తాయా? ❑ ఎవరు ఎక్కువ లాభం పొందుతారు? టోకు వర్తకులా? చిల్లర వర్తకులా?	జట్టు కృత్యాలు 	పిల్లల డైరీ
5	విషయావగాహన సమాచార నైపుణ్యాలు	పాఠ్యాంశమునందు వివిధ పేరాలను చదివించి వాటిపై ప్రశ్నించి విషయావగాహనను పరీక్షించడం. విద్యార్థులను జట్టుగా చేసి "మీ అభ్యసనను మెరుగుపరుచుకోండి." అనే అంశం క్రింద విషయావగాహన, సమాచార నైపుణ్యాలు, సమకాలీన అంశాలపై ప్రతిస్పందన ప్రశ్నలపై చర్చింప చేయాలి. సంఖ్య / రకం / అంశం / ఎక్కడ నుండి పొందుతారు 1 ఆహార పదార్థాలు 2 పప్పులు 3 నూనె 4 సుంగంధ ద్రవ్యాలు 5 కూరగాయలు 6 పండ్లు 7 పంచదార 8 టీ, కాఫీ సురేష్ శ్రీకాళహస్తి - 9441775926	జట్టు కృత్యాలు ఇంటి పని 	సంఘటన రచన పిల్లల డైరీ 

క్ర. సం.	సోపానాలు	బోధనాభ్యసన ప్రక్రియ	మూల్యాంకన సాధనాలు	మూల్యాంకన ఆధారాలు
6	పట నైపుణ్యాలు - ప్రాజెక్టు పని ప్రశంస - సునిశితత్వం	**విద్యార్థులను జట్లుగా చేసి జట్లలో గుర్తింపచేయడం, చర్చింపచేయడం.** ❖ ఆంధ్ర ప్రదేశ్ పటంలో జిల్లాలను గుర్తించండి. ❖ ఆంధ్ర ప్రదేశ్ పటంలో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని గుర్తించండి. ❖ గౌరి, ఇంద్ర, రాంగోపాల్ లాంటి చిన్న వ్యాపారులకు ప్రభుత్వం ఎలా సహాయం చేయాలి? వారికి ఎలాంటి రుణ సదుపాయాలు కల్పించాలి? ❖ ప్రభుత్వం ఏర్పరచిన స్వయం సహాయక బృందాలు, రైతు బజారులు ఎటువంటి చర్యలను విద్యార్థులను ప్రశంసించ గలుగుతారు? **గౌరి, ఇంద్ర, రైతు బజారులో రామ గోపాల్ మధ్య గల భేదాలను క్రింది అంశాలలో గుర్తించండి.** గౌరి | ఇంద్ర | రైతు బజారులో రామగోపాల్ వ్యాపారం చేయడానికి డబ్బు ఎలా పొందుతారు? వస్తువులను ఎక్కడ అమ్ముతున్నారు? ధరలు ఏవిధంగా నిర్ణయిస్తారు?	**పరిశీలన** 	**పిల్లల ప్రాజెక్టులు**
7	మైండ్ మ్యాపింగ్	ఇలా విద్యార్థులు తాము నేర్చుకున్న భావనలకు సంబంధించిన మైండ్ మ్యాపింగ్ ద్వారా స్వయంగా పరీక్షించుకుంటారు. నల్లబల్లపై విద్యార్థులచే చేయిస్తాను. అలాగే విషయావగాహన, సమాచార నైపుణ్యాలు, సమకాలీన అంశాలపై ప్రతిస్పందన, పట నైపుణ్యాలు, ప్రాజెక్టుపని, ప్రశంసకు సంబంధించిన ప్రశ్నలు పిల్లల నోట్ బుక్స్ లో వ్రాయిస్తాను.  సురేష్ శ్రీకాళహస్తి - 9441775926	**పరిశీలన** 	**పిల్లల నోటుపుస్తకాలు**

క్ర. సం.	సోపానాలు	బోధనాభ్యసన ప్రక్రియ	మూల్యాంకన సాధనాలు	మూల్యాంకన ఆధారాలు
8	సామర్థ్యాల వారీగా పిల్లల ప్రగతి నమోదు	పాఠం పూర్తి అయిన వెంటనే విద్యా ప్రమాణాల ఆధారంగా విద్యార్థుల స్థాయిని అంచనా వేస్తాను. పిల్లల స్థాయిని రిజిష్టర్ లో నమోదు చేస్తాను. స్థాయిని బట్టి 'సి' గ్రూపు వారికి తగిన కృత్యాలు తిరిగి కల్పించి 'ఎ' గ్రూపుకు వచ్చేటట్లు చూస్తాను. ❑ స్వయం సహాయక గ్రూపుల నుండి అప్పు పొందడం ఏ విధంగా లాభదాయకం? ❑ వడ్డీ వ్యాపారులకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ఏవి? ❑ పావలా వడ్డీకి రుణాలు చిరువ్యాపారులకు సహాయపడుతున్నాయా? ❑ రైతుబజారులలో రైతులు మాత్రమే అమ్మకందార్లుగా ఉంటారా? ❑ శాశ్వత మార్కెట్లకు, సంతలకు తేడా ఏమిటి? ❑ రైతు బజారులవల్ల లాభాలు ఏవి? ❑ చౌటుప్పల్ సంతలో వర్తకుల నుండి మున్సిపాలిటీ డబ్బు ఎందుకు వసూలు చేస్తుంది? ❑ చిల్లర వర్తకులు వ్యాపారం చేసేటప్పుడు ఎదుర్కొనే సమస్యలను పట్టికగా రాయండి. ❑ రైతు బజారులో ధరను ఎలా నిర్ణయిస్తారు?	నమోదు పత్రాలు 	పిల్లల నోట్

కీలక పదాలు

1

2

3

4

5

6

7

8

1. *వర్తకము* :- వస్తువులను కొనడం మరియు లాభాలకు అమ్మడం.
2. *వీధులలో తిరిగి అమ్మేవారు* :- కూరగాయలు, ఆకు కూరలు, పండ్లు మరియు ఇతర వస్తువులను ఇంటి వద్దకు తెచ్చి అమ్మే వ్యాపారులు
3. *మార్కెట్* :- కొనుగోలు మరియు అమ్మకాలు జరిగే ప్రదేశం.
4. *రైతు బజార్* :- పంట పండించిన రైతులే నేరుగా అమ్మకాలు జరిపేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సదుపాయం.
5. *పావలా వడ్డీ* :- ఒక నెలకు రూ. 100 కు చెల్లించే వడ్డీ 25 పైసలు అయితే దానిని పావలా వడ్డీ అంటారు.
6. *స్వయం సహాయక బృందాలు* :- మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన మహిళా బృందాలు.
7. *సంత* :- వారంలో ఒక రోజు గ్రామంలోని నిర్దేశిత ప్రాంతంలో వర్తకులు వస్తువులను అమ్మే ప్రదేశం.
8. *టోకు వర్తకులు* :- ఎక్కువ మొత్తంలో వస్తువులను విక్రయించే వారిని టోకు వర్తకులు అంటారు.

సురేష్ శ్రీకాళహస్తి - 9441775926